## మాయ మాటలతో మోసం చేసిన బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి

- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కన్సింగ్



గోదావరిఖని, నవంబర్ 20, (మనం న్యూస్): మాయమాటలతో ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి బుద్ధికి చెప్పాలని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారంగోదావరిఖనిలోని సింగరేణి ఎస్ అండ్ పిసి సిబ్బందిని మక్కాన్ సింగ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉద్యోగాలు లేక యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నరని,ఈ దోపిడీ పాలన చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. గత 25సంవత్సరాలుగా ఈ ప్రాంత సమస్యపై పోరాటం చేస్తున్ననని, చేతి గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.అలాగేస్థానిక పిజి కాలేజీ గ్రౌండ్ లో వాకర్స్‌ను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని మక్కాన్ సింగ్ కోరారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు ఉన్నారు.

## ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కాంగ్రెస్ నాయకుల ప్రచారం




కోరుట్ల, నవంబర్ 20, (మనం న్యూస్): కోరుట్ల పట్టణాన్ని పరిసర గ్రామాలను అభివృద్ధి చేసిన మాజీ మంత్రివర్యులు రత్నాకర్ రావు తనయుడు నర్సింగరావును ఆశీర్వదించాలని యకిన్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రత్నాకర్ రావు మనమరాలు రీతిమ, కోడలు మాధవి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఉరుమడ్ల వెంకటి మాట్లాడుతూ కోరుట్లలో జువ్వాడి నర్సింగరావును రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ప్రజలకు అందజేస్తుందని పేర్కొన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ పార్టీ హయంలో జరిగిన అభివృద్ధి తప్ప మున్సిపల్ లో విలీనమైన మా వార్డుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడి లాగే ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాలు అభివృద్ధి చేసిన రత్నాకర్ రావు అడుగుజాడల్లో ఆయన తనయుడు నర్సింగరావు మన కోరట్ల నియోజకవర్గంలో కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి రాఘవరెడ్డి, మ్యాదరి లక్ష్మణ్, బన్న రాజేష్, జాగిలం భాస్కర్, మహిళలు సిపిఐ నాయకురాలు ఎన్నం రాధా తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి

- పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి




హుజూరాబాద్, నవంబర్ 20, (మనం న్యూస్): ఈనెల 23న జమ్మికుంటలో నిర్వహించే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు సభను విజయవంతం చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి కోరారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ దే అధికారమని అన్నారు. జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించే సభకు ప్రజలు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించే సభకు ప్రజలు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి టీపీసీసీ నాయకులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చెల్లూరి రాహుల్. మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి అఫ్సర్ సీనియర్ నాయకులు మేకల తిరుపతి. చిట్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



దాసరి విజయ మరియు తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ గెలుపు కోసం 20వ వార్డ్ బూడిదిగడ్డ బస్తిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

- బెల్లంపల్లి, నవంబర్ 20( మనం న్యూస్)

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కెసిఆర్‌కి మద్దతుగా నిలవాలి

- కార్మికుల సంక్షేమానికి విశేషంగా కృషి...
- రామగుండం యువత ఉపాధి అవకాశాల కోసం పరిశ్రమల స్థాపనకు కృషి
- రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్



గోదావరిఖని, నవంబర్ 20, (మనం న్యూస్): రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్ర ప్రజల సంక్షేమంగా వృద్ధిలోకి రావాలన్నా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రామగుండం శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం ఆర్జీవన్ పరిధిలోని జీడికే1 సిహెచ్పిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 55 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను చీకటిలోకి నెట్టివేసిందని విమర్శించారు. సీఎం కేసీఆర్ కేవలం 10 ఏళ్ల కాలంలోనే రాష్ట్రాన్ని దేశంలోని అగ్రగామిగా చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కరెంటును కేవలం మూడు గంటలు వ్యవసాయానికి సరఫరా చేస్తామని చెప్పిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల పాటునాణ్యమైన కరెంటు సరఫరా చేస్తూ, రైతుల జీవితాల్లో సంతోషాన్ని నింపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సింగరేణిలో పనిచేసే మహిళల కోసం కానీ, రాష్ట్ర ప్రజల కోసం కానీ ఏనాడు ఆలోచన చేయలేదని ఆరోపించారు. చంద్రబాబు, వైయస్సార్ నిర్లక్ష్యంతోనే సింగరేణి కార్మికులు అనేక హక్కులు కోల్పోయారని సీఎం కేసీఆర్ నేతృత్వంలో కోల్పోయిన హక్కులతో పాటు సంక్షేమ పథకాలను సాధించుకున్నామన్నారు. కేవలం కేసీఆర్ తోనే రాష్ట్రం బంగారు తెలంగాణ అవుతుందని అన్నారు. రామగుండం పారి శ్రామిక ప్రాంతంలో మెడికల్ కాలేజ్, సబ్ రిజిస్టర్, సీనియర్ సివిల్ కోర్టు సముదాయం ఏర్పాటు చేశామని, అలాగే ఐటీ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కృషి చేస్తున్నానని చందర్ పేర్కొన్నారు.మౌలిక సౌకర్యాలు కలి గిన రామగుండం నియోజకవర్గంను రాబోయే కాలంలో ఇండస్ట్రియల్ కారిడార్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. రామగుండం ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపిస్తే రామగుండమును రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు దీటుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, గండ్ర దామోదర్ రావు, జావిద్ పాషా, కనకం శ్యామ్సన్, దాసరి శ్రీనివాస్, మధుగిరి మల్లేష్, వడ్డీపల్లి శంకర్, మండ రమేష్ గౌడ్, మల్లారెడ్డి, పుట్ట రమేష్, సాధన కుమార్, సుభాష్, సదానందం, నరసయ్య, తిరుపతి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

- కేంద్ర ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ ఎ. సతీష్ గణేష్



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 20, (మనం న్యూస్): డిసెంబర్ 3న ఎస్సారార్ కళాశాలలో కరీంనగర్, మానకొండూర్, హుజురాబాద్, చొప్పదండి నియోజక వర్గాల అసెంబ్లి ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు సిద్ధం చేసిన ఎస్సారార్ కళాశాలలో పకడ్బంది ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని కేంద్ర ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ ఎ. సతీష్ గణేష్ సూచించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ, పిజీ కళాశాలలో డిసెంబర్ 3న నిర్వహించనున్న అసెంబ్లి ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి పోలీస్ అబ్జర్వర్ ఎ. సతీష్ గణేష్, సాధారణ పరిశీలకులు డాః సి.ఆర్. ప్రసన్నలు పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో కౌంటింగ్ కేంద్రం కొరకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన పరిశీలకులు సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు కౌంటింగ్ కేంద్రంలోనికి ప్రవేశించడానికి ప్రతి నియోజక వర్గం వారిగా వేరు వేరు ప్రవేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రంలో పనిచేసే సిబ్బంది అందరికి ఫొటో గుర్తింపు కార్డులు ఉండేలా చూడాలని సూచించారు. కౌంటింగ్ పూర్తిచేసుకున్న ఈవియంలను కళాశాలలో ఏర్పాటు చేసుకున్న స్ట్రాంగ్ రూంకు తరలించి క్రమసంఖ్య ప్రకారం నిలువ చేసేలా చూడాలని తెలిపారు. కళాశాలలో టాయిలెట్, మంచినీరు వంటి కనీస మౌళిక సదుపాయాలు ఉండేలా చూడాలని, విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూసుకోవాలని తెలిపారు. కళాశాలలో నియోజక వర్గం వారిగా చేపట్టిన ఏర్పాట్లను గురించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలకులకు మ్యాప్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేల సత్పతి, చొప్పదండి, కరీంనగర్ రిటర్నింగ్ అధికారులు ప్రఫుల్ దేశాయ్, కే. మహేశ్వర్, కళాశాల ప్రిన్సిపల్, రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం



సిరిసిల్ల అర్బన్, నవంబర్ 20, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిపిస్టోను మరియు ఆరు గ్యారంటీలా హామీలను వివరిస్తూ తొమ్మిదేళ్ల పాలనపై నిలదీస్తూ ప్రచారం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలంటూ ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మానిఫెస్టో మరియు ఆరు గ్యారంటీ లను వివరిస్తూ మార్పు రావాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చాలా అన్యాయం చేసిందన్నారు.ఉద్యోగాలు, డబుల్ బెడ్రూంలు అర్హులవారికి ఇవ్వలేదు ఈ ఒక్కసారి కాంగ్రెస్ కి అవకాశం ఇవ్వండి అంటూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌తో పాటు ఇతర గ్రామ శాఖ కార్యవర్గం మరియు బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రజల వద్దకు పాలన

- గడ్డం వివేక్ వెంకటస్వామి సతీమణి సరోజినీ



మంచిర్యాల, నవంబర్ 20, (మనం న్యూస్): గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రజలవద్దకు పాలన చేసిందని ఇందిరమ్మ ఇల్లులు, రైతు రుణమాఫీలతో ఎన్నో అనేక పథకాలు అమలు చేసామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెన్నూర్ నియోజకవర్గం గడ్డం వివేక్ వెంకటస్వామి సతీమణి సరోజినీ అన్నారు. తన బర్త వివేక్ వెంకటస్వామి కోసం చెన్నూర్ నియోజక వర్గంలో ప్రచారంలో పాల్గొంటూ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా సోమవారం నాడు ఎల్కేశ్వరం కొత్తపల్లి గ్రామంలో హస్తం గుర్తుకే ఓటెయ్యాలని ప్రచారం చేశారు.అన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారంలో ఆమె కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సిర్స గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింట కాంగ్రెస్ ప్రచారం లో పాల్గొని పార్టీ ఆరు హామీల పై అవగాహన కల్పించారు .ఇందులో నాయకులు ,కార్యకర్తలు జనగామ తిరుపతి, జే.రామయ్య,ఆరే మహాదేవ్, జే గణేష్, జి సంపత్, కే. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటస్వామి గెలుపు కోసం ఓయు జాయింట్ యాక్షన్ కమిటీ ప్రచారం



మంచిర్యాల, నవంబర్ 20, (మనం న్యూస్): చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామిని గెలిపించాలని కోరుతూ ఓయు జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులూ ప్రచారం చేస్తున్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం కోటపల్లి మండల కేంద్రంలోని నక్కలపల్లి గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఓయు జాయింట్ యాక్షన్ కమిటీ, నక్కలపల్లి గ్రామ నాయకులు తోట అశోక్, వేముగంటి శ్రవణ్ రెడ్డి, పసుల శంకరయ్య, వేముగంట మల్లారెడ్డి, చల్ల బాపు రెడ్డి, మనేపల్లి శ్రీనివాస్ రమేష్ రెడ్డి, శంకర్ వెన్నపురెడ్డి, మహేష్ తెప్పలరాజిరెడ్డి, సెగం లచయ్యలు నక్కలపల్లి గ్రామ యువ నాయకులు పిపిరెడ్డి, మహేష్ వేముగంటిసాధాకృష్, చల్లకిరణ్, అవినాష్ సాయి స్వామి శేఖర్ మల్లికార్జున్ కుంభం మహేష్ బొమ్మని మహేందర్ జక్కుల రాజేష్ కొండపర్తి శంకర్రయ రావుల సత్తన్న వేముగంటి లచ్చిరెడ్డి లు పాల్గొన్నారు. గత 10 సంవత్సరాల నాటి టిఆర్ఎస్ నేటి బిఆర్ఎస్ పార్టీ పాలన ఎలా ఉంది, మీ గ్రామంలో 'డబుల్ బెడ్ రూమ్ వచ్చిందా..? రుణమాఫీ వచ్చిందా, రైతు మాఫీ వచ్చిందా, నిరుద్యోగ భృతి వచ్చిందా, యూత్‌కు ఉద్యోగాలు వచ్చాయా.? అనే విషయాలపై ప్రజలను వివరాలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ పథకాలు ఏవి కూడా తమకు చేరలేదని, ఎవరికీ రాలేదన్నారు. అందుకోసం ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేలా తామందరం కష్టపడతామని, ప్రతి గడప గడపకు తిరిగి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తెలియపరుస్తామన్నారు. ఎమ్మెల్యే గా అభ్యర్థి వివేక్ ని చెన్నూరు నుంచి గెలిపిస్తామని నక్కలపల్లి కాలనీ వాసులు తెలిపారు. ఓయు జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఈసారి కాంగ్రెస్ చేయబోయే కార్యక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందని గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని మరో సారి కోరారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



మానకొండూర్, నవంబర్ 20, (మనం న్యూస్): మానకొండూరు మండలం ఈదులగట్టపెల్లి గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ చైర్మన్ పెండ్యాల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ బెడిద ప్రభాకర్, రాయినేని లక్ష్మయ్య, తీర్థాల సత్యనారాయణతో పాటు 50 మంది నాయకులు, కార్యకర్తలు సోమవారం బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. రాయచూర్ బిజెపి ఎమ్మెల్యే వనప్పడి వజ్జల్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి మానకొండూరు నియోజకవర్గ అభ్యర్థి ఆరేపల్లి మోహన్ సమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెండ్యాల రాంరెడ్డి, ప్రభాకర్‌లు మాట్లాడుతూ బిజెపి పథకాలకు ఆకర్షితులై మేనిఫెస్టోలో పొందుపరిచిన విధివిధానాలకు ఆకర్షితులై బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ బిజెపి తోనే అభివృద్ధి సాధ్యమని బిజెపిలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కరివేద మహిపాల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షులు మియాపురం లక్ష్మణాచారి, ముద్దసాని కార్తీక్, లక్ష్మారెడ్డి, భాషబోయిన ప్రదీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన లింగాపూర్ సర్పంచ్

శంకరపట్నం నవంబర్ 20, మనం న్యూస్: శంకరపట్నం మండలంలోని లింగాపూర్ గ్రామం సర్పంచ్ అంతం వీరారెడ్డి మాజీ సర్పంచ్ బిక్షపతి ముదిరాజ్ వార్డ్ సభ్యులు 150 మంది కార్యకర్తలతో సోమవారం మండల బిజెపి అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సమక్షంలో బిజెపిలో చేరారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండపలకల ఎంపిటిసి గుర్రాల వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, మాజీ సర్పంచ్ దొంగల రాములు గారు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గౌరవేణి శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు సుధాగోని శ్రీనివాస్ దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రంజిత్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గోడ తిరుపతిరెడ్డి నాయకులు చెరుకు శివ అరవింద్ ఐలయ్య బూతు అజ్యక్షులు అనిల్ మహేష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎట్టకేలకు బిఆర్ఎస్ పార్టీలో చేరిన సాంబారి ప్రభాకర్




మెట్ పల్లి, నవంబర్ 20, (మనం న్యూస్): గత మూడు రోజుల క్రితం బిజెపి రాష్ట్ర కార్యవర్గ పదవికి,పార్టీ సభ్యత్వానికి శాశ్వత రాజీనామా చేసిన పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ ఉద్దండుడు,పెద్ద సామాజిక వర్గానికి చెందిన సాంబార్ ప్రభాకర్ సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అరవింద్ తనను పావుల వాడుకుని ఇచ్చిన మాట తప్పడం వల్లే బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు కాగా గతంలో తాను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో కలిసి పని చేశానని ఇప్పుడు వారితో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందన్నారు.

## 56వ డివిజన్‌లో మహిళల ఇంటింటా ప్రచారం



కరీంనగర్, నవంబర్ 20, (మనం న్యూస్): నగరంలోని 56వ డివిజన్లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుటుంబం ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ప్రచార కార్యక్రమంలో పశ్చిమ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, తన్నీరునవనీత రావు, బూతు అధ్యక్షులు గోలి సత్యనారాయణ రెడ్డి, పాకాల వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్, రామ్మోహన్రావు, బండారి శ్రీనివాస్, లావణ్య రెడ్డి, బండి మాధవి, కావేటి శైలజ తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు నాయుడుకు రెగ్యులర్ బెయిల్‌తో న్యాయం గెలిచింది

- టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్‌రెడ్డి

కరీంనగర్, నవంబర్ 20, (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో రెగ్యులర్ బెయిల్ రావడంతో న్యాయం గెలిచినట్లయిందని టిడిపి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడును అక్రమంగా 53 రోజులు జైలు పాలు చేసి ఇబ్బందులు గురి చేసిన విషయాన్ని యావత్ ప్రపంచం చూసిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సైకో జగన్ పాలన అందరూ అర్థం చేసుకున్నారని, ఇకనైనా ఆయన బుద్ధి మార్చుకోవాలని సూచించారు. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం పట్ల ప్రజలకు న్యాయవ్యవస్థ పై నమ్మకం, గౌరవం పెరిగిందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయించి ప్రజల దృష్టిలో జగన్ దోషిగా నిలబడ్డారని విమర్శించారు.

## రేవంత్‌రెడ్డి విజయభేరి సభను విజయవంతం చేయండి..

- టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి




జమ్మికుంట, నవంబర్ 20 (మనం న్యూస్):ఈ నెల 23న టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాజరుకానున్న తెలంగాణ ఎన్నికల విజయభేరి బహిరంగ సభకు భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడుతూ తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడనుందని ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న విజయబేరి సభకు ప్రజలు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరి కిరణ్. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చెల్లూరి రాహుల్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి.అప్సర్, సీనియర్ నాయకులు మేకల తిరుపతి, చిట్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ హామీలపై యాదవ సంఘాల హర్షం



ఎండపల్లి, నవంబర్ 20 (మనం న్యూస్): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ యాదవుల సంక్షేమం కోసం మేనిఫెస్టోలో చేర్చిన హామీలపై జిల్లా గొర్ల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుక రాజు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం రాజరాంపల్లి లోని ఎండపల్లి ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి నాగరాజు యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం యాదవుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని, గొర్రెల పంపిణీలో డీడీలు తీసినా ఇప్పటివరకు పంపిణీ జరగలేదని, యాదవులు పూర్తిగా అప్పుల పాలయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే యాదవులకు గొర్రెల పంపిణీకి నేరుగా లబ్ధిదారుల అకౌంట్లో రెండు లక్షల నగదును జమ చేస్తామని అన్నారు. యాదవుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా తెలంగాణలో అమలు చేస్తామని కర్ణాటకలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ అందించడం లేదని అబద్దాలను ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే మడమ తిప్పదు అని, అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాచర్ల రాజేందర్ ,ముచ్చర్ల తిరుపతి, సమ్మెట బాపురాజు, మాచర్ల మహేష్, జలెందర్,కుస లక్ష్మణ్,మేకల సంతోష్ యాదవ్, పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు

## నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

- బస్సులో మర్చిపోయిన బంగారంను బాధితులకు అప్పగించిన సిబ్బంది



లక్షెట్టిపేట్, నవంబర్ 20(మనం న్యూస్) : ఆర్టీసీ బస్సులో బంగారం ఉన్నబ్యాగ్ ను మర్చిపోయిన బాధితునికి తిరిగి అప్పగించి ఆదిలాబాద్ డిపోకు చెందిన బస్సు డ్రైవర్ ముజీనోద్దీన్, కండక్టర్ కె.విట్ఠల్,లక్షెట్టిపేట్ బస్టాండ్ ట్రాఫిక్ గైడ్ రవీందర్ తమ నిజాయితీని చాటుకున్నారు.ఆర్ టీ సీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం కరీంనగర్ బస్టాండ్ నుంచి ఆదిలాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో కరీంనగర్‌లో ఎక్కిన లక్షెట్టిపేట్ కు చెందిన సాదిక్ కుటుంబ సభ్యులు బంగారు ఆభరణాలు ఉన్నటువంటి హ్యాండ్ బ్యాగ్ ను మర్చిపోయారు. బస్సు లక్షెట్టిపేట్ బస్టాండ్కు చేరుకోగానే హ్యాండ్‌బ్యాగ్ మర్చిపోయి దిగి వెళ్లిపోయారు. ఇంటికి వెళ్లిన తర్వాత చూస్తే హ్యాండ్ బ్యాగ్ లేదని గ్రహించి లక్షెట్టిపేట్ బస్టాండ్ లో ట్రాఫిక్ గైడ్ గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ కు బాధితులు గోడు వెళ్ళబోసుకోగా,తను చాకచక్యంగా కండక్టర్ కు ఫోన్ చేసి, బస్ లో హ్యాండ్ బ్యాగ్ మరిచి పోయారని, చెక్ చేయమని చెప్పారు. బస్సులో వెతికిన కండక్టర్ బ్యాగ్ ఉందని తెలుపగా, బాధితులు ఊపిరి పీల్చుకున్నారు.ఆ హ్యాండ్ బ్యాగ్ లో సుమారు 5 తులాల బంగారం ఉండడం విశేషం.ఆ బంగారు ఆభరణాలు బాధితు కుటుంబ సభ్యులకు అప్పగించి తమ నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ సిబ్బందిని బాధిత కుటుంబం ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్టీసీ గైడ్ రవీందర్ మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రయాణం సుఖము, సురక్షి తమని గ్రహించాలని ప్రయాణీకులకు విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల విలువైన లగేజీ ని మరింత భద్రంగా చేరుస్తామని, ఆర్టీసీ సేవ ల ను ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బ ంది, ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఉచితంగా భూమి పంపిణీ చేస్తాం

- గోలి మోహన్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి
- బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



వేములవాడ నవంబర్ 20, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి రాగానే అర్హులైన నిరుపేదలందరికీ ఎకరం చొప్పున ఉచితంగా భూమిని పంపిణి చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వేములవాడలో నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటును అమ్ముకోకుండా తమ భవిష్యత్తు, భావితరాల కోసం బీఎస్పీకి ఓటు వేయాలన్నారు. వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోలి మోహన్‌ను ప్రజలు ఆశీర్వదించి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఆలోచించి ఒక్కసారి ఏనుగు గుర్తుపై ఓటేసి బహుజన రాజ్యాన్ని తెచ్చుకోవాలన్నారు. బహుజన రాజ్యం వచ్చిన వెంటనే భూమిలేని ప్రతి పేదవాడికి కనీసం ఒక ఎకరం భూమి ఇచ్చి ఆ భూమిని మహిళల పేరుపైన పట్టా చేస్తామన్నారు. కెసిఆర్ లాగా భూమిలేని దళితులకు మూడు ఇంచుల భూమి ఇవ్వకుండా మోసం చేసే పార్టీ బీఎస్పీ కాదన్నారు. దళితులకు ఇవ్వాల్సిన 35 వేల ఎకరాల భూమిని కబ్జా చేసిన ఒక్కొక్క ఎకరాన్ని 100 కోట్లకు వేలం చేసి అమ్ముకున్న దుర్మార్గుడు కేసిఆర్ అన్నారు. వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గోలి మోహన్‌ను గెలిపించిన వెంటనే ఎక్కడెక్కడ భూమి ఉన్నదో చూసి అర్హులైన పేదలకు కులమతాలకు అతీతంగా భూమిని పంచే కార్యక్రమం బహుజన సమాజ్ పార్టీ చేయబోతుందని ప్రకటించారు. అదేవిధంగా గ్రామ గ్రామాన 12వేల గ్రామాల్లో ఎయిర్ కండిషన్డ్ కోచింగ్ సెంటర్లు పెట్టబోతున్నట్లు ఆయన వెల్లడించారు. యువకులు ఎన్ని రోజులు ఆటోలు నడపాలి, ఎన్ని రోజులు రోడ్లు ఊడుచుకుంటూ బతకాలి, దొరల గడిల ముందు పడిగాపులు కాయాలని ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్ లు మనమే కావాలి, జైల్లో మనమే ఖైదులుగా ఉండాలా అన్నారు. అదేవిధంగా ఎన్ని రోజులని గల్ఫ్ దేశాలు పోయి మన జీవితాలు నాశనం చేసుకోవాలని,ప్రజలు వీటిని గమనించి ఓట్ల ద్వారా వారికి బుద్ధి చెప్పి బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.బీసీ బిడ్డలకు, ఎస్సీ ఎస్టీ బిడ్డలకు, మైనార్టీ బిడ్డలకు మనకి ఎందుకు కష్టాలు వస్తాయని, దొర బిడ్డలకు ఎందుకు కష్టాలు రావన్నారు.మరి వాళ్ళు ఎందుకు దుబాయ్ వెళ్లి ఎర్రటి ఎండలో పనిచేయడం లేదుని, వాళ్లేమో గడిలలో మనమేమో అగ్గిపెట్టె లాంటి చిన్నచిన్న గుడిసెలలో బతుకుతున్నామని అవేదన వ్యక్తం చేశారు .దుబాయ్, బొంబాయి,బొగ్గు భాయ్ ఇవన్నీ పక్కకు పోయ్ 500 కోట్ల రూపాయలు గల్ఫ్ కార్మికులకు ఇస్తానన్న కేసీఆర్ ఐదు రూపాయలు కూడా ఇవ్వలేదన్నారు.అంటే దొరబుద్ధి ఏందో చూసి వాస్తవాన్ని గమనిొచండని విజ్ఞప్తి చేశారు.బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గల్ఫ్ కార్మికుల కోసం ఐదు వేల కోట్ల రూపాయలను బహుజన బిడ్డల కోసం కేటాయిస్తుందన్నారు.తమ బిడ్డలు కంపెనీ కార్మికుల లాగా పోవద్దని,కంపెనీ ఓనర్లుగా పోవాలన్నారు.కార్మికుల బిడ్డలు ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవాలని,వారి తల్లిదండ్రుల ఆరోగ్యం కూడా ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు.అదేవిధంగా భహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపైన ఓటు వేస్తే పది లక్షల ఉద్యోగాలు సృష్టించ బోతున్నామని,అందులో ఐదు లక్షల ఉద్యోగాలు మహిళలకే కేటాయిస్తామని హామీ ఇచ్చారు.బరాబర్ వారికి ఉద్యోగాలు ఇచ్చే పార్టీ బహుజన సమా జ్ పార్టీ అలాగే పేద మహిళలందరికి కూడా ఉచితంగా వాషింగ్ మిషన్లు ఇస్తామని అన్నారు.ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఏనుగు గుర్తు పైన ఓటు వేసి డాక్టర్ గోలి మోహన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం గోలి మోహన్ మాట్లాడుతూ ప్రజలు కష్టపడి డబ్బులు సంపాదిస్తుంటే ఆ డబ్బులు కేసీఆర్ పెట్టిన మందులకే బీరు బాటిల్లకే సరిపోతుందని మండిపడ్డారు. మన దగ్గర నుండి 40 వేల కోట్ల రూపాయలు, ప్రజల ప్రాణాలు కూడా గుంజుకుపోతున్న విషయం తెలంగాణ ప్రజలు గుర్తించాలని చెప్పారు. రాబోయే రోజుల్లో బహుజన్ సమాజ్ పార్టీకి అధికారం ఇచ్చిన వెంటనే గ్రామ గ్రామాన పుట్టగొడుగుల వచ్చిన కేసీఆర్ మందు షాపులను ఒక్క దెబ్బకు బందు చేస్తామన్నారు, వాటి స్థానాలలో పాల షాపులు పెట్టబోతున్నామని హర్ష వ్యక్తం చేశారు. తద్వారా ప్రజల ఆరోగ్యాలు బాగుంటాయని,కష్టపడ్డ రైతుల డబ్బులు మన బ్యాంకులో జమ అయి వారి పిల్లల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మారుతాయన్నారు, అలాగే ప్రతి నిరుపేద కుటుంబం నుంచి ఒక్క బిడ్డనైనా కనీసం విమానం ఎక్కించి విదేశాలలో రెండు సంవత్సరాలు చదివించే బాధ్యత కూడా బహుజన సమాజ్ పార్టీ తీసుకోబడుతుందని అన్నారు. ఇవన్నీ అమల్లోకి రావాలంటే బిఎస్సి పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపించుకోవాలన్నారు. వారిచ్చే వెయ్యి రూపాయలకు, రెండు వేల రూపాయలకు ప్రలోభాలకు పడితే మీ జీవితాలు మీరే నాశనం చేసుకున్నట్టు అవుతారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా నేను బీసీ హాస్టల్ లో పురుగులతో నిండిన అన్నాన్ని తింటూ కష్టపడి ఒక గొప్ప సైంటిస్టును అయి రెండు మూడు కంపెనీలు పెట్టుకుని నా వేములవాడ నియోజకవర్గం ప్రజలకు సేవ చేయాలనే ఆశతో ఐదు వేల మందికి ఉద్యోగాలు ఇప్పించానని తెలిపారు. ఈ తొమ్మిది రోజులలో మీ అమూల్యమైన ఓటు వేసి బహుజన్ సమాజ్ పార్టీ ప్రభుత్వాన్ని తీసుకురావాలని ప్రజలను కోరారు.

## ప్రేమ్ సాగర్ రావుకు మద్దతుగా పూర్వ విద్యార్థుల భారీ బైక్‌ర్యాలీ



మంచిర్యాల,20, నవంబర్ (మనం న్యూస్):మంచిర్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావ్ కు మదతుగా మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో సోమవారం నాడు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మా సహ విద్యార్థి, స్నేహితుడు అయిన కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు కాంగ్రెస్ పార్టీ తరపున మంచిర్యాల నియోజకవర్గంలో ఎన్నికల బరిలో నిలుచున్న సంద ర్భంలో ఆయన విజయానికి కృషి చేస్తూ తాము ఈ ర్యాలీనీ నిర్వహి స్తున్నామని, తామంత స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా మద్దత్తు తెలుపుతున్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రేమ్ సాగర్ రావు విజయం తథ్యం అని అన్నారు. డిగ్రీ కాలేజ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ దగ్గర ప్రారంభమైన ఈ ర్యాలీని పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి టి విజ య్ కుమార్ జండా ఊపి ప్రారంభించారు. డిగ్రీ కాలేజ్ దగ్గర ప్రారంభమైన ఈర్యాలీ పట్టణ పురవీధులైన ఫ్లైఓవర్ బ్రిడ్జి ,శ్రీనివాసథియేటర్ ముందర రోడ్డు,మార్కెట్ రోడ్, రైల్వే స్టేషన్, మార్కెట్ రోడ్డు, వెంక టేశ్వర టాకీస్ రోడ్డు బెల్లంపల్లి చౌరస్తా నుండి జాతీయ రహదారి మీదు గా లక్ష్మిటాకీష్ చౌరస్తా ద్వారా ప్రేమ్ సాగర్ రావు నివాసం వద్దకు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సిరిపురం రాజేష్, పూర్వ విద్యార్థులు మద్దిశెట్టి సూరి,పి అనిల్‌కుమార్, చంద్రశేఖర్, బలభద్ర పాత్రుని శంకర్రావు,ఆర్.రాజన్న, వి.టి. ప్రసాద్, జే.కృష్ణారావు, హేమచందర్, బెంజమిన్ ఫ్రాంక్లిన్, సూర్య ప్రకాష్, యుగంధర్, ఇజాద్ అహ్మద్,శ్రీరామోనాగేందర్, బి.సత్యనారాయణ,మాధవరపుజితేంద్రరావు, కలువల జగన్ మోహన్ రావు,షాహిద్, గట్టు స్వామి,బొడ్డు శంకర్,, రామస్వామి, కంకణాల ప్రభాకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని పాటించాలి

- రిటర్నింగ్ అధికారి రాజు



హుజురాబాద్ టౌన్, నవంబర్ 20 (మనం న్యూస్):పోలింగ్ సమయంలో ప్రతి అధికారి ఎన్నికల సంఘం రూపొందించిన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని హుజురాబాద్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.రాజు అన్నారు సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల పిఓ, ఏ పిఓలకు రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ జరిగే సమయంలో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి ఎన్నికల సంఘం రూపొందించిన నియమాల ప్రకారమే ఎన్నికల నిర్వహణ జరపాలన్నారు. ఎన్నికలు జరిగే సమయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా ఉన్నతాధికారుల కు తెలియజేసి వెంటనే వాటిని సరిదిద్దాలని సూచించారు. ఎన్నికల సామాగ్రిని తీసుకెళ్లేటప్పుడు, భద్రపరిచేటప్పుడు, తిరిగి స్ట్రాంగ్ రూమ్‌లో అందించే సమయంలో నియమాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మా వతి, మాస్టర్ ట్రైనర్స్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు. హుజు రాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి జరుగుతున్న రెండు రోజుల శిక్షణ శిబిరం ను సోమవారం హుజూరాబాద్ మానకొండూర్ నియోజకవర్గం అబ్జర్వర్ ఎంఆర్ రవి కుమార్ సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా శిక్షణ శిబిరాల నిర్వ హణ తీరును ఆయన పరిశీలించి రిటర్నింగ్ అధికారి రాజును పలు విష యాలను అడిగి తెలుసుకున్నారు శిక్షణ పొందుతున్న సిబ్బందికి అందు తున్న సౌక ర్యాలు ఆయన పరిశీలించారు ఏవైనా లోటుపాట్లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎవరు దానిని అతిక్రమించరాదని ఆయన అన్నారు.

## ప్రతి ఓటు అమూల్యమైంది..

- జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్




నస్పూర్, నవంబర్ 20 (మనం న్యూస్): ప్రతి ఓటు అమూల్యమైనదని, శాసనసభ ఎన్నికల్లో జిల్లాలోని అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. సోమవా రం జిల్లాలోని సమీకృత కార్యాలయల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ పీపుల్ అవగాహన కార్యక్రమంలో మాట్లా డుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో దేశ స్థితిగతులను మార్చ వచ్చని, సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా దేశాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి ఓటు విలువైనదేనని, రాజకీయ పార్టీలు, పోటీ చేయు అభ్యర్థులు చేసే ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛ ందంగా, నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకొని, సంక్షేమం, అభివృద్ధికి పాటు పడే నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఈ నెల 30న అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని చెన్నూర్ నియోజక వర్గంలో బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గంలో మొత్తం 743 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ రోజున ఉదయం 7గ ంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసా గుతు ందని తెలిపారు. ఓటర్లు తాము ఓటు హక్కు వినియోగించుకోవడమే కా కుండా అర్హత గల వారు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శేషాద్రి, జిల్లా సంక్షేమశాఖ అధికారి చిన్నయ్య, స్నేహ సొసైటీ రూరల్‌రీ - కన్స్ట్రక్షన్స్, స్నేహ టిఐ ప్రాజెక్టు ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం



మంచిర్యాల, నవంబర్ 20 (మనం న్యూస్) : మంచిర్యాల నియోజక బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట శ్రీనివాస్ సోమవారం నాడు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ప్రజలందరు ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ,పేద బడుగు బలహీన వర్గాలకు పార్టీ అండగా ఉం టుందని వారి మేనిఫెస్టోని అందరికీ వివరిస్తూ ప్రచారం చేశారు. మంచిర్యాల నియోజవర్గం హాజీపూర్ మండలం ర్యాలీ గ్రామంలో, నస్పూర్ మున్సిపాలిటీ 15వ వార్డ్ శ్యామ్ నగర్‌లో 15 వార్డు సంగమల్లయ్య పల్లిలో జరిగిన ఈ ఎన్నికల ప్రచారంలో పార్టీ కార్యకర్తలు రాజేష్ రాజ్ కుమార్ ,నామని సాయి, అజయ్ ,ప్రమోద్ ,మధు, రమేష్ సంతోష్ ,తదితరలు పాల్గొన్నారు.

## అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్లంపేట గ్రామస్తుల తీర్మానం



మంచిర్యాల, నవంబర్ 20 (మనం న్యూస్):కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెన్నూర్ నియోజకవర్గం గడ్డం వివేక్ వెంకట స్వామి చెన్నూర్ లోని మల్లంపేట గ్రామపంచాయతీలో సోమ వారం నాడు ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయ కులు మాట్లాడుతూ వెంకటస్వామిని అత్యధిక మెజార్టీతో గెలి పించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లం పేట గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుదారి లచ్చయ్య, కాత్రాల మల్లయ్య, తాళ్ళ బాపు పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాలుపంచుకొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని శెట్టిపల్లి గ్రామపంచాయతీ కొత్తగూడెంలో కూడా గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రచారం చేసారు.కాంగ్రెస్ సూర సందీప్‌రెడ్డి, ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఇక చెన్నూరు పట్టణం మున్సిపాలిటీ 16వ వార్డు కొత్తగూడెం కాలనిలో , చెన్నూరు మండలంలోని పొక్కురు గ్రామం, కత్తర సాల గ్రామంలో వివేక్ వెంకటస్వామి ప్రచారం చేసి చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేసారు

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే

- కార్మికులకు గుండె వ్యాధిపై అవగాహన



నస్పూర్, నవంబర్ 20 (మనం న్యూస్) :మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7గనిపై గుండె సంబంధిత వ్యాధుల నివారణ పై ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె నొప్పి అనేది రక్తనాళా లలో పూడిక వల్ల గుండెకు రక్త ప్రసరణ తగ్గి తద్వారా శరీర అవయవములకు రక్త ప్రసరణ నిలిచిపోతుందని, ఆ గుండెకు బాధలేకుండా చూడవలసిన కనీస భాద్యత మనదన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సాయి ప్రసాద్, రక్షణాధికారి రవి శంకర్, అండర్ మేనేజర్లు రవీందర్, వెంకట్ రాము, లక్ష్మణ్, శశాంక్, గని ఇంజనీర్లు సుధీర్ రెడ్డి, రమేష్, వెంటిలేషన్ అధికారి జగదీశ్వర్ రావు, సంక్షేమ అధికారి సంతన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం



వీణవంక, నవంబర్ 20 (మనం న్యూస్) : మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో 95,96 బూతులలో బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి, దాగు అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

